## సన్‌రైజర్స్ సునామీ
హెడ్, షాబాజ్, అభిషేక్ వీరవిహారం
జేక్ ఫ్రేజర్ ఒంటరి పోరు
ఢిల్లీపై ఘన విజయం › 13



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



ఐదేండ్లకోసారి 5 నిమిషాలు
దేశం కోసం ఓటేయడం మిస్ కావొద్దు
సీజేఐ పిలుపు › 9

ఆదివారం SUNDAY 21.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 297 ‖ వెల (Price) రూ.8.00

త్రయోదశి

ఆదివారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-34. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 1-12 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి సాయంత్రం 5-08 వరకు. వర్జ్యం: రాత్రి 2-33 నుంచి తెల్లవారు జామున 4-10 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-58 నుంచి సాయంత్రం 6-32 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-51 నుంచి సాయంత్రం 5-42 వరకు. అమృతకాలం: ఉదయం 9-01 నుంచి ఉదయం 10-49 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రంగంపేట కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

• రైతన్నను ముంచిన వాన



నిజామాబాద్ జిల్లా ఆకులకొండూర్‌లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న కోరుట్ల లక్ష్మి

# సర్కారు చోద్యం.. తడిసిన ధాన్యం

## కాంటా పెట్టుడు లేదు.. కొనుడు లేదు.. రాష్ట్రంలో ఎక్కడి ధాన్యం అక్కడే

- కొనుగోలు కేంద్రాల్లోనే తడిసిన ధాన్యం
- కండ్లముందే వరదకు కొట్టుకుపోయిన వడ్లు
- పలు జిల్లాల్లో దయనీయంగా రైతుల పరిస్థితి
- కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు
- సకాలంలో కొనకపోవడంతోనే ఈ దుస్థితి
- కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం కుప్పలు
- 7104 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ప్రకటన
- ఇప్పటివరకు 2480 కేంద్రాల్లోనే కొనుగోళ్లు
- పది రోజులుగా కేంద్రాల్లోనే రైతుల పడిగాపులు

రాష్ట్రంలో సర్కారు నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఎన్నో అడ్డంకులను దాటుకుని పండించిన యాసంగి పంట కండ్ల ముందే వర్షార్పణమైంది. గత ప్రభుత్వం కంటే ఎక్కువ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గప్పాలు కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం... కొనుగోలు కేంద్రాలను కాగితాలపైనే చూపించింది. కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా.. కాంటా పెట్టలేరు.. ధాన్యం కొంటలేరు. రాష్ట్ర వ్యాప్తంగా 7104 కేంద్రాలను ప్రారంభించి, 2480 కేంద్రాల్లోనే కొనుగోలు చేస్తున్నారు. కొనేధాన్యానికి కూడా నానా కొర్రీలు పెడుతున్నారు. ఒకవేళ కొన్నా బస్తాలు లేక, మిల్లులకు వెళ్లక ధాన్యం కుప్పలు ఎక్కడివక్కడే ఉన్నాయి. దీంతో రైతులు పగలనకా, రాత్రనకా కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఓ వైపు అకాల వర్షాల హెచ్చరికలు.. మరోవైపు మొద్దు నిద్రలో పాలకులు.. వెరసి రైతులను బలిపీఠంపై నిలబెట్టారు. అధికారులు, పాలకులు ఎన్నికల బిజీలో ఉండగా.. అకాలవర్షాలు రైతుల కష్టాన్ని నీళ్లపాలు చేశాయి. వాననీటిలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని చూసి రైతుల కన్నీళ్లు కూడా వరదలా కారుతున్నాయి. –వివరాలు 3లో..



› 3

## 2,200 ఎకరాల్లో పంటనష్టం

- వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా
- బాధిత రైతుల వివరాలు సేకరించాలి
- 2,3 వారాలు అకాలవర్షాల ముప్పు
- నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



### పంట ఎండి.. గుండె పగిలి
## రైతు ఆత్మహత్య

టేకుమట్ల, ఏప్రిల్ 20: పంట ఎండి గుండె పగిలి ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బూర్నపల్లి గ్రామంలో శనివారం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. టేకుమట్ల మండలం › 3వ పేజీలో

## మార్కెట్‌కు తేవొద్దు

### కొనుగోలు కేంద్రాలకు పోయి అమ్ముకోండి

- ధాన్యంపై జనగామ మార్కెట్ కమిటీ ఉచిత సలహా
- ముఖ్యమంత్రి రేవంత్ చెప్పినా ఫలితం శూన్యం
- మార్కెట్‌కు నిరవధిక సెలవులు.. కాంటాలు బంద్

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : 'జనగామ మార్కెట్ యార్డులో ఇకపై ధాన్యం కొనుగోళ్లు ఉండవు.. పంట ఉత్పత్తులను రైతులు ఇక్కడికి తేవద్దు.. కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోండి' అంటూ అధికారులు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జనగామలో ధాన్యం కొనుగోళ్లు మళ్లీ బంద్ అయ్యాయి. 'వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రైతులకు ప్రభుత్వ మద్దతు ధర అందాలి.. ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే.. ట్రేడర్లు, వ్యాపారులు ముందుకు రాకుంటే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనండి.. రైతు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకే కొంటాం.. ధర తగ్గించే వారిపై కఠిన చర్యలు ఉంటయ్'.. అని ఉన్నతస్థాయి అధికారుల › 3వ పేజీలో



## రెఫరెండం అన్నోళ్లు రైతుల దగ్గరికి ఎందుకు పోరు?

- రైతుల బాధలు వర్ణనాతీతం
- కాంగ్రెస్, బీజేపీకి తెలంగాణ ప్రయోజనాలు పట్టవు
- 10 ఏండ్లలో రాష్ట్రంలో ఆ పార్టీల వైఖరే నిదర్శనం
- తెలంగాణ హక్కుల కోసం కొట్లాడేది బీఆర్‌ఎస్ ఒక్కటే
- గతంకన్నా ఇప్పుడే కేసీఆర్‌కు ఆదరణ పెరిగింది › 10

లోక్‌సభలో బీఆర్‌ఎస్ పక్షనేత నామా నాగేశ్వర్‌రావు

# పోరుబాట
# రూటు ఖరారు



## 24 నుంచి కేసీఆర్ బస్సుయాత్ర, రోడ్‌షో

- తెలంగాణ అంతటా యాత్ర.. 17 రోజుల షెడ్యూల్ విడుదల
- ప్రతి రోజూ రోడ్డు షో ముగిసిన పట్టణంలోనే రాత్రి బస
- సిద్దిపేటలో బహిరంగసభ.. అన్ని ప్రాంతాల్లో రోడ్‌షోలు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ సంగ్రామానికి బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. తెలంగాణ అంతటా కలియ తిరిగేందుకు పోరుబాటకు రూటు ఖరారుచేశారు. ఈ నెల 24వ తేదీ నుంచి కేసీఆర్ బస్సుయాత్రను ప్రారంభించనున్నారు. 17 రోజులపాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఆయన రోడ్‌షోలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30-6 గంటలకు ఒక పట్టణంలో రోడ్‌షో నిర్వహించి, రాత్రి 7.30 గంటలకు మరో పట్టణంలో జరిపేలా బీఆర్‌ఎస్ పార్టీ ఆయన షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఒకటి రెండుసార్లు మినహా కేసీఆర్ ఇంటి నుంచి బయలుదేరాక, 17 రోజులపాటు ఆయన రోడ్‌షో నిర్వహించిన పట్టణంలోనే బసచేసేవిధంగా ప్రణాళిక సిద్ధమైంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నికల సందర్భంగా కేసీఆర్ అనుసరించే వ్యూహాన్నే (2014, 2018, 2023 ఎన్నికల సమయంలో మినహా) ఈసారి పాటించనుండటం › 8వ పేజీలో



ప్రధాని మోదీతో రేవంత్ (ఫైల్)

## త్వరలోనే రేవంత్ బీజేపీలోకి

- ఆయనది ఏబీవీపీ బ్యాక్‌గ్రౌండ్
- ఆయన మనసులో హిందుత్వం
- ఓట్లడిగే నైతిక అర్హత కాంగ్రెస్‌కు లేదు
- కరెంటిచ్చాను అనే హక్కు కేసీఆర్‌దే
- బీజేపీతో కొట్లాడింది ఆయన ఒక్కరే
- బీజేపీ నిజామాబాద్ అభ్యర్థి అర్వింద్



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 20: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే బీజేపీకిలోకి వస్తారని ఆ పార్టీ నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డిది ఏబీవీపీ బ్యాక్‌గ్రౌండ్ అని, › 8వ పేజీలో

# ఊర్లను ముంచి మల్లన్నసాగర్

- భూములు గుంజుకొని ప్రాజెక్టులు కట్టిండ్రు
- నేను జానారెడ్డినో, జైపాల్‌రెడ్డినో కాను
- అందరినీ తొక్కుకుంటూ ఇక్కడిదాక వచ్చిన
- కాంగ్రెస్‌ను టచ్ చేస్తే మాడి మసైపోతరు
- మెదక్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

మెదక్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్‌పై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో శనివారం రేవంత్ కార్నర్ మీటింగ్‌లో మల్లన్నసాగర్ నిర్మాణాన్ని తప్పుపట్టేలా మాట్లాడారు. మల్లన్నసాగర్ పేరుచెప్పి బీఆర్‌ఎస్ ఊర్లను ముంచిందని ఆరోపించారు. ముంపు గ్రామాల భూములు గుంజుకుని రైతులను తరిమికొట్టిండ్రు' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న బీఆర్‌ఎస్ అధినేత వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ.. 'కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని, ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ అంటున్నారు. కానీ.. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్‌రెడ్డి. కాంగ్రెస్‌ను టచ్ చేస్తే మాడి మసైపోతవ్. మేము పదేండ్లు ఇక్కడనే ఉంటం. ఎవరొస్తారో రండి. మోదీ వస్తడో, › 8వ పేజీలో

### సీనియర్లపై పదే పదే అవేం మాటలు?

జానా, జైపాల్ ఎందులో తక్కువ? › 8

రేవంత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో అసంతృప్తి

## మల్లన్నసాగర్ కట్టింది రాష్ట్రం కోసమే

### తప్పయితే నీళ్లెందుకు తీసుకుపోతున్నవ్?

- భూములు లాక్కున్నది వెంకట్రామిరెడ్డి సొంతానికా? ప్రాజెక్టుల నిర్మాణానికా?
- నష్టం వందమందికి జరిగితే లక్షలాది మంది లాభపడుతున్నది నిజంకాదా?
- ఇందిరాగాంధీ మెదక్ జిల్లాకు ఏం చేశారు?
- మెదక్ అభివృద్ధిని పెద్ద కండ్లు చేసుకొని చూడు
- అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే అది రేవంత్‌కే
- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం



సిద్దిపేట, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'మల్లన్నసాగర్ నిర్మాణంపై ఆరోపణలు చేస్తున్న నవ్వు.. మరి మల్లన్నసాగర్ నీళ్లను ఎందుకు హైదరాబాద్‌కు తీసుకుపోతున్నవ్..' అని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. 'వందల మంది భూములు లాక్కున్నాడు.. అని వెంకట్రామిరెడ్డిని అంటున్నావ్.. ఆయన ఏమైనా సొంతానికి తీసుకున్నాడా? ఆయన చేసింది ప్రాజెక్టుల నిర్మాణం కోసం కాదా? అలా చేస్తేనే కదా ఇవ్వాళ లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. మల్లన్నసాగర్ కట్టడం వల్లే వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది నిజం కాదా? › 8వ పేజీలో









నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

## కేజీబీవీలో విద్యార్థినులకు అస్వస్థత

- నర్సాపూర్ దవాఖానలో కోలుకుంటున్న 10 మంది బాలికలు
- పాఠశాలను తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్
- ముగ్గురు వంట మనుషులను తొలగిస్తూ ఉత్తర్వులు › 12

# మన నెత్తిన మరో పోతిరెడ్డిపాడు!

## గోదావరి-కావేరి అనుసంధానంతో మరో ప్రమాదం

- ఇప్పటికే చెన్నైకి తాగునీటి పేరిట ఏపీ జల దోపిడీ
- తమిళనాడుకు ఎన్నడూ 10 టీఎంసీలు చేరని వైనం
- దారిపొడవునా ఎక్కడికక్కడ నీటిని తోడేస్తున్న ఏపీ
- ఏటా కేంద్రం వద్ద తమిళనాడు సర్కారు గగ్గోలు
- గోదావరి నుంచి మళ్లించే జలాలకూ అదే దుర్గతి!
- జీసీ లింక్ వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనమే

### సాగర్‌పై సర్కారు మొద్దునిద్ర

4 టీఎంసీలు పోయాక గుర్తించిన తెలంగాణ › 8



హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): కేంద్రంలోని బీజేపీ సర్కారు తలపెట్టిన గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు తెలంగాణ పాలిట మరో పోతిరెడ్డిపాడులా మారుతుందా? శ్రీశైలం నుంచి చెన్నైకి తాగునీటి సరఫరా పేరిట కృష్ణా జలాలను యథేచ్ఛగా దోపిడీ చేస్తున్న ఏపీ.. ఇకపై గోదావరి జలాలను కూడా అదేవిధంగా మళ్లిస్తుందా? నదుల అనుసంధానం ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం నెరవేరడం కష్టమేనా? అలాంటి ప్రమాదమే ఉన్నదని హెచ్చరిస్తున్నారు తెలంగాణ ఇంజినీర్లు. నదుల అనుసంధానం ప్రాజెక్టుతో తెలంగాణకు ఒరిగేదేమీ లేకపోగా, గోదావరి జలాలపై హక్కులను › 8వ పేజీలో



## రాజ్యాంగాన్ని మారిస్తే తప్పేంటి?

- గంగానది పిల్ల కాలువలను కలుపుకొన్నట్టే, మా పార్టీలోకి అందర్నీ తీసుకొంటాం
- గంగలో చేరని కాలువ చివరకు ఎండిపోవాల్సిందే › 9

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు